నమస్తే తెలంగాణ
నిజామాబాద్, సోమవారం 25, నవంబర్ 2024
MONDAY, NOVEMBER 25, 2024

# డాటా ఎంట్రీ ప్రక్రియను వేగవంతం చేయాలి

### బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో


చందూర్ తహసీల్దార్ శాంతకు సూచలిస్తున్న సబ్ కలెక్టర్ వికాస్ మహతో

చందూర్ (మోస్రా) నవంబర్24: డాటా ఎంట్రీ ప్రక్రియను వేగవంతం చేయాలని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో అన్నారు. చందూర్, మోస్రా మండల కేంద్రాల్లోని తహసీల్ కార్యాలయాలను ఆదివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇంటింటి కుల సర్వేకు సంబంధించి డాటా ఎంట్రీని పరిశీలించారు. ఒక కంప్యూటర్ ఆపరేటర్ రోజుకు 35 ఫారాలను తప్పిదాలు లేకుండా పూర్తి చేసేలా ప్రక్రియను వేగవంతం చేయాలని తహసీల్దార్లు శాంత, మారుతికి సూచించారు. ఆయన వెంట ప్రత్యేక అధికారి రమేశ్, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.


రుద్రూర్ మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత (బాలుర) పాఠశాల పదో తరగతి 1993-94 బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళం ఆదివారం అదే పాఠశాలలో నిర్వహించారు. ఎక్కడెక్కడో స్థిర పడిన వారు ఒక్కచోట చేరి అప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని సంతోషంగా గడిపారు. పూర్వ ఉపాధ్యాయులు ప్రసాద్‌రావు, గంగాధర్, శ్రీనివాస్ రెడ్డి, స్వర్ణకుమారి, పూర్వ విద్యార్థులు సాయినాథ్, అక్కపల్లి నాగేందర్, పద్మ, ఉమారాణి, పార్వతి, సుజాత, బండారి కవిత తదిరులలు పాల్గొన్నారు. – రుద్రూర్, నవంబర్ 24

# కేజీబీవీ తనిఖీ


వంట గదిని పరిశీలిస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్

రుద్రూర్, నవంబర్ 24: మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆదివారం డీఈవో అశోక్ తనిఖీ చేశారు. పాఠశాల వంట గదిలోని సామగ్రి తోపాటు మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించారు. ఆయన వెంట పాఠశాల ప్రత్యేకాధికారిణి శ్యామల తదితరులు ఉన్నారు.

## దుబాయ్‌లో సుద్దపల్లి యువకుడి మృతి



డిచ్‌పల్లి, నవంబర్ 24: మండలంలోని సుద్దపల్లి గ్రామానికి చెందిన మేకల హరీశ్ (30) గుండెపోటుతో దుబాయ్‌లో మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. ఆయన కొన్నేండ్లుగా ఉపాధి కోసం దుబాయ్‌కి వెళ్లి వస్తున్నాడు. నిన్న రాత్రి డ్యూటీ ముగించుకుని తన గదికి వెళ్లిన తర్వాత ఛాతిలో నొప్పి వచ్చింది. ఆయన స్నేహితులు దవాఖానకు తరలించేలోపే మార్గమధ్యంలోనే మృతిచెందాడు. మృతుడికి భార్య రాజమణి, ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతదేహాన్ని త్వరగా స్వదేశానికి రప్పించాలని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.

# 5 నుంచి 7 వరకు జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్

ఖలీల్‌వాడి, నవంబర్ 24: వచ్చేనెల 5 నుంచి 7 వరకు జిల్లా స్థాయి సైన్స్, సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాధికారి అశోక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర విద్యా పరిశోధన, శిక్షణ మండలి ఆదేశానుసారం 2023-24 జిల్లాస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శనను 2024 ఎస్‌ఎఫ్‌ఎస్ పాఠశాలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాకు 2023-24కు సంబంధించి 126 సైన్స్ ఫెయిర్ అవార్డులను డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, న్యూఢిల్లీ వారు అందజేయనున్నట్లు తెలిపారు. 126 మంది విద్యార్థులు వారి గైడ్ టీచర్ల సహాయంతో పాల్గొంటారని తెలిపారు. జిల్లాస్థాయి బాల్ వైజ్ఞానిక ప్రదర్శన కోసం అన్ని యాజమాన్య పాఠశాలల అప్పర్ ప్రైమరీ, హైస్కూల్ విద్యార్థులు ఇందులో పాల్గొనేందుకు అర్హులని తెలిపారు. 6,7,8వ తరగతుల విద్యార్థులు జూనియర్ విభాగంగం, 9, 10వ తరగతుల విద్యార్థులు సీనియర్ విభాగంలో వివిధ ఉప అంశాల్లో పాల్గొనున్నట్లు తెలిపారు. విద్యార్థులు తప్పకుండా పాల్గొనేలాప్రధానోపాధ్యాయులు శ్రద్ధ వహించాలని కోరారు. ఇతర వివరాల కోసం జిల్లా సైన్స్ అధికారి కె.గంగాకిషన్ 9848219365 ను సంప్రదించాలన్నారు. మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు సూచనలు పాఠశాలలకు అందజేయాలని తెలిపారు.

## హైదరాబాద్‌లో కోలాట బృందం ప్రదర్శన


కార్యక్రమంలో పాల్గొన్న జిల్లాకు చెందిన కోలాట బృందం సభ్యులు

మోపాల్ (ఖలీల్‌వాడి ), నవంబర్ 24: మోపాల్ మండలం బాడ్షీ గ్రామానికి చెందిన భక్త మార్కండేయ కోలాట బృందం హైదరాబాద్‌లో లోకమంతా కార్యక్రమంలో ఆదివారం పాల్గొన్నది. వారి గురువు మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 50 మందితో పాల్గొని నాట్యప్రదర్శన ఇచ్చారు. కార్యక్రమంలో కోలాట బృందం సభ్యులు జగదీశ్వర్ రెడ్డి, రవి, మోహన్, గోపాల్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ మహరాజ్ మందిరంలో పూజలు


మందిరం వద్ద మాట్లాడుతున్న బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం

మోస్రా(చందూర్), నవంబర్ 24: మోస్రా మండలంలోని చేనంబర్ తండాలో ఇటీవల ప్రతిష్ఠించిన జగదాంబ మాత, సేవాలాల్ మహరాజ్ మందిరాన్ని నాయకులతో కలిసి బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ఆదివారం దర్శించుకున్నారు. ఆయన వెంట మోస్రా మాజీ ఎంపీపీ భర్త పిట్ల ఉమా శ్రీరాములు, నాయకులు, గ్రామస్తులు ఉన్నారు.

## దిశ కమిటీ మెంబర్‌కు సన్మానం


నగేశ్‌ను సన్మనిస్తున్న నాయకులు

రుద్రూర్, నవంబర్ 24: మండల కేంద్రంలో మాల మహానాడు ఆధ్వర్యంలో ఆదివారం జహీరాబాద్ పార్లమెంట్ దిశ కమిటీ మెంబర్‌గా నియమితులైన నడిపంటి నగేశ్‌ను స్థానిక నాయకులు శాలువా, పూల మాలలతో సన్మానించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు వైస్ ఎంపీపీ నట్కరి సాయిలు, నవీన్ కుమార్, కిశోర్, రాము, సంతోష్ పాల్గొన్నారు.

## 4న హరిదా మహాసభ

ఖలీల్‌వాడి, నవంబర్ 24: హరిదా రచయితల సంఘం 6వ మహాసభను డిసెంబర్ 4న బుధవారం సాయంత్రం 5 గంటలకు నవ్యభారతి గ్లోబల్ స్కూల్ ఆవరణలో నిర్వహించనున్నట్లు ఆ సంఘం అధ్యక్షుడు ఘనపురం దేవేందర్, నవ్యభారతి విద్యాసంస్థల అధినేత సంతోష్‌కుమార్ తెలిపారు. నగరంలోని ఓ ప్రైవేటు కళాశాలలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. 'సరస్వతీరాజ్ హరిదా తెలంగాణ విశిష్ట సాహిత్య పురస్కారాన్ని' కవి విమర్శకుడు ఏనుగు నర్సింహారెడ్డికి అందజేయనున్నట్లు తెలిపారు. జిల్లా సాహిత్య రంగంలో కృషి చేస్తున్న వారికి సరస్వతీరాజ్ అవార్డులు ఇవ్వనున్నట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి కవి సమ్మేళనానికి కవులు 29లోగా 8897213286, 8374002227 నంబర్ సంప్రదించి వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. సమావేశంలో డాక్టర్ కాసర్ల నరేశ్‌రావు, డాక్టర్ గంట్యాల ప్రసాద్, నరాల సుధాకర్, తిరుమల శ్రీనివాస్ ఆర్య, పంచరెడ్డి లక్ష్మణ్, శంకర్, డాక్టర్ మద్దుకూరి సాయిబాబు పాల్గొన్నారు.

# మాలల సింహగర్జన పోస్టర్ల ఆవిష్కరణ


పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఖలీల్‌వాడి/సిరికొండ, నవంబర్ 24 : డిసెంబర్ 1న హైదరాబాద్‌లో నిర్వహించనున్న మాలల సింహగర్జనకు జిల్లావ్యాప్తంగా ప్రజలు తరలిరావలని మాల సంఘం నాయకులు కోరారు. జిల్లా కేంద్రంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో ఆదివారం మాలల సింహగర్జన పోస్టర్లను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ పేరుతో మాలలకు అన్యాయం చేస్తున్న వారిని ఎదిరించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా కన్వీనర్ గైని గంగారాం, కోకన్వీనర్లు నీరడి లక్ష్మణ్, కేశ్‌పల్లి రవి, సుంకరి మోహన్, పులి జైపాల్, అనంత్, కామారెడ్డి కన్వీనర్ బంగారు సాయిలు, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు సక్కి విజయ్‌కుమార్, రాజేందర్, బాలరాజ్, పద్మారావు, చంద్రశేఖర్, శ్రీనివాస్, సంజీవ్, సురేశ్ పాల్గొన్నారు. డిసెంబర్ 1న హైదరాబాద్‌లో నిర్వహించనున్న మాలల సింహగర్జన సభకు మాలలు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని మాలసంఘ సిరికొండ మండల అధ్యక్షుడు ములుగు నాగేశ్వర్ అన్నారు. సిరికొండ మండలం పోత్నూర్ గ్రామంలో మాలల సింహగర్జన హలో మాల.. చలో హైదరాబాద్ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు రాకేశ్, సతీశ్, నితీశ్, కైలాష్ పాల్గొన్నారు.

# ఐక్యత కోసం వనభోజనం



దంపతులను సన్మానిస్తున్న బ్రాహ్మణ సంఘం వేదిక ప్రతినిధులు

సుభాష్‌నగర్, నవంబర్ 24: సంఘం ఐక్యత కోసం, తెలంగాణ సంస్కృతిక సంప్రదాయాల పరిరక్షణ కోసం వన భోజనం ఏర్పాటు చేసినట్లు తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కిరణ్‌కుమార్ దేశ్‌ముఖ్ అన్నారు. ఆదివారం బోర్గాం లక్ష్మీగణపతి ఆలయంలో కార్తీక వనభోజన కార్యక్రమం నిర్వహించారు. సుమారు 300 మంది బ్రాహ్మణులు పాల్గొన్నారు. వివిధ పూజలు, సామూహిక కుంకుమార్చన, 70 ఏండ్ల వయస్సు పూర్తయిన 26 మంది ఆదర్శ దంపతులకు సన్మానం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యదర్శి రొట్టె సురేశ్, కోశాధికారి పుల్కల్ రమేశ్, పురుషోత్తమ్ పట్వారి, మేడిచర్ల శ్రీనాథ్, ఎల్.చంద్రశేఖర్, మల్లికార్జున్, లక్ష్మీనారాయణ భరద్వాజ్ పాల్గొన్నారు.

## ఘనంగా చర్చి వార్షికోత్సవం



చర్చిలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు

సారంగాపూర్, నవంబర్ 24: నగరంలోని వినాయక్‌నగర్‌లో ఉన్న ఫేత్ బాప్టిస్ట్ చర్చి 20వ వార్షికోత్సవ వేడుకలు మూడు రోజులుగా కొనసాగుతున్నాయి. ఆదివారం ముగింపు సందర్భంగా పాటల పోటీలు నిర్వహించారు. చిన్నారుల నృత్యప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. భక్తులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చర్చి పాస్టర్ దారం అబ్రహం, బ్రదర్ ఆనంద్‌రాజ్ క్రైస్తవ ప్రవచనాలు బోధించారు. పాస్టర్ల దంపతులను చర్చి అభివృద్ధి కమిటీ సభ్యులు సత్కరించారు. అనంతరం సహవాస భోజనం చేశారు. కార్యక్రమంలో పాస్టర్లు రేచల్, స్టీవెన్, చర్చి అభివృద్ధి కమిటీ ప్రతినిధులు భగవాన్‌రెడ్డి, రాజన్న, మధుసూదన్, బాబురావు, భూషణం, నరేందర్, మోజేస్ తదితరులు పాల్గొన్నారు.

## 'మాదిగలు మరో పోరాటానికి సిద్ధం'


మాట్లాడుతున్న నరేశ్

నవీపేట, నవంబర్ 24: సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు మేరకు రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ అమలు చేసి యుద్ధ ప్రాతిపాదికన ఉద్యోగాలను కల్పించాలని, వర్గీకరణ అమలులో జాప్యం చేస్తే మాదిగలు మరో పోరాటానికి సిద్ధం కావాల్సి వస్తుందని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు గోవింద్ నరేశ్ హెచ్చరించారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎమ్మార్పీఎస్ మండల కమిటీ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ సమాజానికి బద్ధ వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నదన్నారు. సర్కార్ వెంటనే ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**
General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Nizamabad Branch-I, Dist. Nizamabad** agreed to accord Loan to **Embari Shiva Kumar** S/o Pedda Narsaiah, Aged 38 Yrs, Occ:Business, R/o H.No.3-92/1, Nagapoor (V) Balkonda (M), Nizamabad (Dist) (Borrower / Property holder) mortgage of the schedule referred plot property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **(5) days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property . Hence this notice
**SCHEDULE OF THE PROPERTY**
The Layout Plot No.1, in Survey No.59/అ, 59/ఆ, 59/ఇ, 60/2అ, 60/2ఆ, 60/2ఊ, 60/3అ, 60/3ఆ, 60/3ఇ &58 in L.P.No.25/2010, C.No. 726/2010 HRO/H1, admeasuring total site area of Plot:50'-0" X (56'-0" + 92'-0")/2 = 3700 Sq.Fts or 411.11 Sq.Yds or 343.73 Sq.Mtrs situated at Perkit Village of Armoor Mandal, Gram Panchayat Perkit, Mandal Parishad, Armoor, District and Zilla Parishad Nizamabad, Registration District Nizamabad and Registration Sub District Armoor
**Bounded by: North** :: 40'-0" wide Road, **South** :Plot No.16 and Plot No.17. **East** : Other Plot, **West** :: Plot No.2
**Sd/- R.JAGADISHWER RAO, Advocate**
Subhash Nagar, Nizamabad, Cell:9848094409

### ప్రధానోపాధ్యాయులతో సమీక్షా సమావేశం

బాల్కొండ, నవంబర్ 24 : మండలంలోని అన్ని పాఠశాలల హెచ్‌ఎంలతో విద్యాధికారి బట్టు రాజేశ్వర్ ఆదివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. చేపట్టిన విద్యాపర కార్యక్రమాలను, పథకాలను విశ్లేషించారు. డిసెంబర్ 4న నిర్వహించే న్యాస్ పరీక్షకు అన్ని యాజమాన్యాల పాఠశాలలకు చెందిన 3,6, 9వ తరగతుల విద్యార్థులకు శాంపుల్ టెస్ట్‌లు పెట్టి సన్నద్ధం చేయాలని సూచించారు.

### నివాళి..

బాల్కొండ, నవంబర్ 24 : మారుతి జోషి 5వ వర్ధంతి సందర్భంగా ఆదివారం అయ్యప్ప ఆలయ సమీపంలో అయ్యప్ప భక్తులు సంస్మరణ సభ నిర్వహించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడుతూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్
PLOT FOR SALE
★ డిచ్‌పల్లి టు ఆర్మూర్ వెళ్లే మెయిన్ రోడ్ నుండి 50 మీటర్ల దూరంలో మార్కెట్ దగ్గర 24x76 = 202 Sq.yads. మరియు 34x27 = 102 Sq.yds. ప్లాట్లు అమ్మకానికి కలవు. Ph: 9396411685, 9493984827.
NT-326605
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే.
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

# 'కాంగ్రెస్ ప్రభుత్వంపై రైతుల్లో తీవ్ర అసంతృప్తి'


కమ్మర్‌పల్లిలో కొనుగోలు కేంద్రం వద్ద ధాన్యాన్ని పరిశీలిస్తున్న రైతుకూలీసంఘం, మాస్‌లైన్‌నాయకులు

మోర్తాడ్, నవంబర్ 24 : అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన హామీల అమలు విషయంలో రైతులు అసంతృప్తితో ఉన్నారని, కొంత మంది రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.ప్రభాకర్, కార్యదర్శి దేవరాం అన్నారు. వ్యవసాయ రంగానికి రాష్ట్రప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుపై కొనుగోలు కేంద్రాల నిర్వహణపై అఖిలభారత రైతు కూలీ సంఘం, సీపీఐ ఎంఎల్‌మాస్‌లైన్ ప్రజాపంథా ప్రతినిధుల బృందం ఆదివారం కమ్మర్‌పల్లి, ఉప్లూర్, హాసాకొత్తూర్, చౌట్‌పల్లి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. పలువురు రైతులతో మాట్లాడి వాస్తవాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల సమయంలో 11 రకాల పంటలకు క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తానని, రైతుభరోసా రెండు పంటలకు గాను రూ.15వేలు, రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని, ఎరువులు, పురుగుమందులకు సబ్సిడీ ఇస్తామని, కొనుగోలు కేంద్రాలను సీజన్‌కంటే ముందే ప్రారంభిస్తామని హామీ ఇచ్చి వీటిలో ఏ ఒక్కటీ అమలు చేయలేదని వారు ఆరోపించారు. కేవలం ఓట్లు రాబట్టుకోవడానికి మాత్రమే చెప్పినట్లుగా రైతులు భావిస్తున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సంక్షేమపథకాల అమలు తీరుతెన్నులపై సర్వే జరిపి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిని, వ్యవసాయశాఖ కమిషనర్‌ను కలిసి నివేదిక అందజేసి, హామీల అమలు విషయంలో ఒత్తిడి తెస్తామన్నారు. నాయకులు సారా సురేశ్, కిషన్, సత్తెక్క, అశోక్, బాలయ్య, పెద్ది రాజేశ్వర్ పాల్గొన్నారు.

## స్పందన ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం


తడ్‌పాకల్‌లో వైద్య శిబిరం నిర్వహిస్తున్న అపర్ణ దవాఖాన వైద్యులు

ఏర్గట్ల, నవంబర్ 24 : మండలంలోని తడ్‌పాకల్ గ్రామంలో స్థానిక యువకుడు ఇల్లెందుల నవీన్ స్పందన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో అపర్ణ దవాఖాన ఆర్మూర్ వైద్యులు ఎముకల డాక్టర్ ప్రకాశ్, పిల్లల వైద్యుడు డాక్టర్ అమర్‌నాథ్, గైనకాలజీ వైద్యురాలు అపర్ణ రెండు వందల మందికి ఉచిత చికిత్సలు చేసి, ఆరోగ్య సమస్యలు ఉన్న వారికి మందులు అందజేశారు. అనంతరం వైద్యులను ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ పత్తిరెడ్డి ప్రకాశ్ రెడ్డి, ఫౌండేషన్ సభ్యురాలు అంకం జ్యోతి, కరుణ ట్రస్ట్ ఫౌండర్ మహేశ్, స్థానిక ఆర్‌ఎంపీలు, యువజన సంఘాల సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

**బోర్గాంలో ఆరోగ్య శిబిరం..**

రెంజల్, నవంబర్ 24: మండలంలోని బోర్గాం గ్రామంలో ఆదివారం ఉచిత ఆరోగ్యవైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో రెండు వందలకు పైగా ప్రజలకు పరీక్షలు నిర్వహించి, వారికి మందులను ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో వైద్యులు విష్ణువర్ధన్, కార్తీక్‌యాదవ్, గ్రామ కార్యదర్శి రాణి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## క్రీడాకారుల 'అపూర్వ' సమ్మేళనం


ఆర్మూర్ మినీ స్టేడియంలో ఒకే వేదికపై కలిసిన వస్తాదు క్లబ్ పూర్వ క్రీడాకారులు

ఆర్మూర్‌టౌన్, నవంబర్ 24 : పట్టణంలోని మినీ స్టేడియంలో వస్తాదు క్లబ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఒకే వేదికపై కలిశారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న క్రీడాకారులు కలిసి తాము సాధించిన విజయాలు, పతకాలను గురించి గుర్తుచేసుకున్నారు. పాత జ్ఞాపకాలను నెమరు వేసుకుని ఆనందంగా గడిపారు.

## సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ


లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తున్న నాయకులు

బాల్కొండ, నవంబర్ 24 : మాజీ మంత్రి ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి సహకారంతో మంజూరైన చెక్కులను లబ్ధిదారులు మల్లేశ్, హమీదాబేగం, లావణ్య, శ్రీనివాస్, షహనాబేగం, వెంకటమ్మ, గంగురాజన్న, వెంకటేశ్, మల్లికార్జున్‌కు అందజేసినట్లు రామరాజుగౌడ్ తెలిపారు. కార్యక్రమంలో శరత్, స్వామి, లింగం, ప్రసాద్, మోతి, అఖిల్, రాంసింగ్ పాల్గొన్నారు.


**జలాల్‌పూర్ గ్రామంలో..**

బాల్కొండ : మండలంలోని జలాల్‌పూర్ గ్రామంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి సహకారంతో సుద్దపల్లి వానుషకు రూ. 60 వేలు, ఎంబరి మమతకు రూ.13 వేలు, ఎట్టెం సంజనకు రూ. 8 వేల విలువైన సీఎం సహాయనిధి చెక్కులను ఆదివారం అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో అనిల్, లింబారెడ్డి, ప్రదీప్, నగేశ్, గంగారెడ్డి, నర్సారెడ్డి, శశికాంత్, భోజన్న, నితీశ్, నర్సయ్య పాల్గొన్నారు.

**ఆర్మూర్ పట్టణంలో..**

ఆర్మూర్‌టౌన్, నవంబర్ 24: పట్టణంలో ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి ఆదేశాల మేరకు పీఎంఆర్‌ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు ఆదివారం అందజేశామని శక్తి కేంద్రం ఇన్‌చార్జి పెద్దోళ్ల భారత్ తెలిపారు. లబ్ధిదారుల ఇంటికి వెళ్లి అందజేశామని అన్నారు.

## సర్వే డాటా ఎంట్రీ పరిశీలన


డాటా ఎంట్రీని పరిశీలిస్తున్న ఆర్డీవో

బాల్కొండ, నవంబర్ 24 : మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో సమగ్ర కుటుంబ సర్వే డాటా ఎంట్రీని ఆర్డీవో రాజాగౌడ్ ఆదివారం పరిశీలించారు. తప్పులకు ఆస్కారం లేకుండా ఎంట్రీ చేయాలని ఆపరేటర్లకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో విజయభాస్కర్‌రెడ్డి, ఎంపీవో గంగామోహన్, ఆర్ఐ భరత్, ఏఎస్‌వో ప్రశాంత్ పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వృద్ధురాలి మృతి

నవీపేట, నవంబర్ 24: ప్రమాదవశాత్తు చీరకు నిప్పంటుకొని కాలిన గాయాలతో చికిత్స పొందుతూ ఓ వృద్ధురాలు ఆదివారం మృతి చెందింది. స్థానిక ఎస్సై వినయ్ తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రంలోని ధర్యాపూర్‌కు చెందిన జడల చిన్నుబాయి(70) అదేకాలనీలో ఉన్న శ్రీ లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో ఈ నెల 11న దీపం వెలిగిస్తుండగా ప్రమాదవశాత్తు నిప్పు చీర కొంగుకు అంటుకొని తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికంగా ఉన్న ఓ ప్రైవేటు దవాఖానలో చికిత్స చేయించి మెరుగైన చికిత్స కోసం జిల్లా జనరల్ దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి ఆదివారం మృతి చెందింది. మృతురాలి కుమారుడు లక్ష్మణ్ ఫిర్యాదు మేరకు శవానికి పంచనామా చేసి పోస్టు మార్టం అనంతరం బంధువులకు అప్ప జెప్పి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

**రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి..**

వేల్పూర్, నవంబర్ 24 : మండలంలోని లక్కోర గ్రామ సమీపంలో శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. ఎస్సై నాగనాథ్ తెలిపిన ప్రకారం.. నిజామాబాద్ నుంచి మోర్తాడ్ మండలం దొన్కల్ వెళుతున్న లారీ మార్గమధ్యలో లక్కోర గ్రామ సమీపంలో కాలువను ఢీకొట్టింది. దీంతో లారీ నడుపుతున్న డ్రైవర్ పశ్చిమబెంగాల్‌కు చెందిన బినయ్‌కుమార్ ఠాగూర్ (29)కు తీవ్ర గాయాలయ్యాయి. అటు వైపుగా వెళ్తున్న వారు 108 అంబులెన్స్‌లో ప్రభుత్వ దవాఖానకు తరలించారు. డ్రైవర్‌కు బలమైన గాయాలు తగలడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.


## బాధితురాలికి ఆర్థిక సాయం

ఏర్గట్ల, నవంబర్ 24 : మండల కేంద్రానికి చెందిన అఫ్రిషీబీ అనే మహిళ ఆరోగ్యం బాగాలేక పోవడంతో వైద్య ఖర్చుల నిమిత్తం స్థానిక కాంగ్రెస్ నాయకులు విషయాన్ని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్యాల సునీల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, ఆయన స్పందించి రూ. 10వేలు పంపగా నాయకులు ఆమెకు ఆదివారం అందజేశారు. పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రెండ్ల రాజరెడ్డి, నాయకులు గడ్డం జీవన్ రెడ్డి, భూమన్న తదితరులు పాల్గొన్నారు.

**బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం..**

ముప్కాల్, నవంబర్ 24 : మండల కేంద్రానికి చెందిన కోటగిరి రాజు ఐదు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. మెండోరా విశ్వబ్రాహ్మణ సంఘ మండల అధ్యక్షుడు తగెనపల్లి సురేందర్ తనవంతు సాయంగా బాధిత కుటుంబానికి రూ.రెండువేల రూపాయలను అందజేశారు.

## 'జనవరి నుంచి లబ్ధిదారులకు సన్న బియ్యం'


వీరన్నగుట్ట తండాలో శిలాఫలానికి భూమి పూజచేస్తున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

రెంజల్, నవంబర్ 24 : తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి లబ్ధిదారుడికీ తమ ప్రభుత్వం జనవరి నుంచి సన్నబియ్యం అందిస్తుందని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం మండలంలోని వీరన్నగుట్ట తండా, బోర్గాం, మౌలాలీ తండా గ్రామాల్లో నూతన గ్రామ పంచాయతీ భవనాలను రూ.20 లక్షలతో నిర్మించే పనులకు శంకుస్థపన చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఎమ్మెల్యే మాట్లాడారు. మండలానికి మంజూరైన 59 కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే రెంజల్ రైతు వేదిక భవనంలో లబ్ధిదారులకు అందజేశారు. ఎమ్మెల్యే వెంట ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్‌హందాన్, గ్రంథాలయ జిల్లా సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి తదితరులు ఉన్నారు.